**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**
**Telangana State Committee**
M.B.Bhavan, H. No.1-1-60/2, RTC 'X' Roads, Hyderabad -20.
Ph. 040- 27665011 /12, Fax : 27665013, Email-cpimtelangana@gmail.com

ప్రచురణార్థం/ ప్రసారార్థం: తేది:31.12.2021

# వస్త్ర పరిశ్రమపై జీఎస్‌టీని రద్దు చేయాలి

కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారానికొచ్చాక 5శాతం జీఎస్‌టీని వస్త్ర పరిశ్రమపై మోపింది. ఇది సరిపోదన్నట్టుగా అదనంగా మరో 7శాతం జీఎస్‌టీ ప్రస్తుతం విధించడం దుర్మార్గం. దీని వల్ల బట్టల దుకాణదారులు మరియు అందులో పనిచేసే అన్‌స్కిల్డ్ వర్కర్స్, పత్తిరైతు కుటుంబాలు రోడ్డునపడతారు. ఇప్పటికే ఉన్న 5 శాతంతో పాటు, ప్రస్తుతం అదనంగా పెంచిన 7శాతం జీఎస్‌టీని ఎత్తివేసి వస్త్ర పరిశ్రమను మరియు అందులో పనిచేసే కార్మికులను, కర్షకులను కాపాడాలని సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కమిటీ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నది. ఈ రంగం రక్షణకోసం జనవరి మొదటివారంలో ఆయా అసోసియేషన్లు చేయబోతున్న ఆందోళనకు సీపీఐ(ఎం) సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నది.

దేశంలో కోట్లాది మందికి ఉపాధినిస్తున్న వస్త్ర మరియు చేనేత పరిశ్రమను దృష్టిలో పెట్టుకుని గత పాలకులు ఈ రంగంపై పన్నులు విధించలేదు. కానీ కేంద్ర బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఈ పరిశ్రమను జీఎస్‌టీ పరిధిలోకి తెచ్చి 5శాతం జీఎస్‌టీ విధిస్తున్నారు. ప్రస్తుతం మళ్లీ అదనంగా మరో 7శాతం కలిపి మొత్తం 12 శాతం జీఎస్‌టీ అమలు చేయడానికి పూనుకున్నది. ఈ చర్య పరిశ్రమలు మూతపడడానికే తప్ప మరొకటి కాదు. దేశవ్యాపితంగా అనాదిగా ఈ పరిశ్రమపై కోట్లాది మంది చేనేత, జౌలిరంగంలో పనిచేస్తున్నారు. వస్త్ర పరిశ్రమ, చేనేత మూతపడితే కార్మికులతో పాటు, పత్తి పంట రైతులు కూడా నష్టపోతారు.

కావున తక్షణమే వస్త్ర, చేనేతపై కేంద్ర ప్రభుత్వం విధిస్తున్న మొత్తం జీఎస్‌టీ మరియు ఇతర పన్నులను రద్దు చేసి ఈ రంగాన్ని కాపాడాలని సీపీఐ(ఎం) కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నది.

**(తమ్మినేని వీరభద్రం)**
రాష్ట్ర కార్యదర్శి